

తెలంగాణ హరిత దినోత్సవంలో భాగంగా ఉప్పల్ భగాయత్‌లో మొక్కను నాటుతున్న రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్‌కుమార్,ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, పోలీస్‌లు



నాచారంలో మొక్కను నాటుతున్న జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ శాంతిసాయిజెన్ శేఖర్



హెచ్‌బీకాలనీ డివిజన్, లక్ష్మీనగర్ శ్మశానవాటికలో మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి

# హరితస్ఫూర్తిని చాటారు..

**'ఉప్పల్'లో మొక్కలునాటిన ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్, ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, అధికారులు, కార్పొరేటర్లు**

ఉప్పల్, జూన్ 19 : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉప్పల్ నియోజకవర్గంలో చేపట్టిన హరిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈమేరకు పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్లు, అధికారులు మొక్కలునాటి, హరితస్ఫూర్తిని చాటిచెప్పారు. ఇందులో భాగంగా ఉప్పల్ భగాయత్‌లో రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్‌కుమార్, ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, అధికారులు, నాచారంలో కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్, చిలుకానగర్‌లో కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ మొక్కలు నాటారు. హరితస్ఫూర్తిని నింపేలా ర్యాలీ చేపట్టి, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు, అధికారులు పాల్గొన్నారు.

**మల్లాపూర్, జూన్ 19 :** తెలంగాణ హరిత దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్, లక్ష్మీనగర్‌లోని శ్మశానవాటికలో కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందితో పాటు స్థానిక నాయకులు శేఖర్‌గౌడ్, సాయికుమార్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

**చర్లపల్లి, జూన్ 19 :** చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ వార్డు కార్యాలయంలో సోమవారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బొంతు శ్రీదేవి.. అధికారులతో కలిసి మొక్కలు నాటారు. వివిధ విభాగాల అధికారులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



చిలుకానగర్‌లో మొక్కను నాటుతున్న కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్, చిత్రంలో విద్యార్థులు



కుషాయిగూడ వార్డు కార్యాలయంలో మొక్క నాటుతున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, తదితరులు

## రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

ఉప్పల్, జూన్ 19 : నాచారం డివిజన్ బాబానగర్‌లో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ పరిశీలించారు. ఈ మేరకు అధికారులతో కలిసి కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ పలు సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ లింగారావు, నేతలు సాయిజెన్ శేఖర్, కట్ట బుచ్చన్న, సుగుణాకర్‌రావు, సంతోష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# హరితహారంలో భాగస్వాములు కావాలి..

**ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు .. హరితోత్సవంలో భాగంగా తెలంగాణ దశాబ్ది పార్కు ప్రారంభం**



హరితోత్సవంలో భాగంగా మచ్చబొల్లారం డివిజన్, కౌకూర్‌లో తెలంగాణ దశాబ్ది పార్కులో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కార్పొరేటర్లు



తెలంగాణ దశాబ్ది పార్కులో మొక్క నాటుతున్న మహిళలు

మల్కాజిగిరి, జూన్ 19: హరితహారంలో ప్రతి ఒక్క రూ భాగస్వాములు కావాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవం కార్యక్రమాన్ని మచ్చ బొల్లారం డివిజన్, కౌకూర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే.. తెలంగాణ దశాబ్ది పార్కును ప్రారంభించి.. మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాకముందు చెట్లు, మొక్కలు లేక, వర్షాలు పడక భూములు బీడువారినట్లు ఉండేవని అన్నా రు. 2014లో ప్రత్యేక తెలంగాణ వచ్చాక ముఖ్యమంత్రి ప్రజల సంక్షేమంతో పాటు పర్యావరణంపై ప్రత్యేక ప్రణాళికను అమలు పరిచారని అన్నారు. ఇందులో భాగంగా తెలంగాణ పచ్చగా ఉండాలని, వర్షాలు కురువాలని, ప్రజలు సఖసంతోషాలతో ఉండాలని మొట్ట మొదటి గా హరితహారంను సీఎం కేసీఆర్ ప్రారంభించారని అన్నా రు. అయితే అప్పట్లో హరితహారం పట్ల ప్రతిపక్షాలు విమర్శలు చేసేవారని.. ప్రస్తుతం పచ్చని తెలంగాణను చూచిన ఔరాఅని అంటున్నాయని అన్నారు. ఇప్పటి వరకు జరిగిన హరితహారంలో మల్కాజిగిరి నియోజకవర్గంలోని అన్ని పార్కులు, శ్మశానవాటికలు, కాలనీల్లో మొక్కలు నాటామని అన్నారు. దీంతో మంచి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. చెరువుల గట్లపైన మొక్కలు నాటడంతోపాటు ఎక్సైజ్ శాఖవారు ఈత మొక్కలు నాటారని అన్నారు. స్కూళ్లు, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు, కాలనీ కమ్యూనిటీ హాళ్లలో మొక్కలు నాటామని అన్నా రు. కార్పొరేటర్లు రాజ్ జితేంద్రనాథ్, శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, డీసీ నాగమణి, హార్టికల్చర్ ఆఫీసర్ ప్రవీణ్, డీఈ మహేశ్, సురేందర్‌రెడ్డి, అనిల్‌కిశోర్, పరమేశ్, శ్రీశైలం, శోభన్, వీవీ రావు పాల్గొన్నారు.

## ఫుట్‌బాల్ గ్రౌండ్ రోడ్లు కబ్జాకాకుండా చూడాలి..

నేరేడ్‌మెట్, జూన్ 19: ఆర్కేపురంలోని ఫుట్‌బాల్ గ్రౌండ్ రోడ్లను కబ్జాచేసి నిర్మాణాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్ష కొనసాగుతుంది. ఇందులో భాగంగా రెండోరోజు సోమవారం హెల్లెన్ కెల్లర్ విద్యా సంస్థల చైర్మన్ పఠాన్ ఉమ్మర్ ఖాన్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఫుట్‌బాల్ గ్రౌండ్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రోడ్డును కబ్జా చేసి బిల్డర్లు నిర్మాణాలు చేపడుతున్నారని అన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు దృష్టికి తీసుకెళ్లామని, పరిశీలించి రోడ్డు కబ్జా కాకుండా చూస్తామని హామీ ఇచ్చారన్నారు. రెయిన్ బో ఫుట్‌బాల్ క్లబ్ సభ్యులు, నాయకులు పాల్గొన్నా రు.

## శ్రీలక్ష్మి నరసింహస్వామిని దర్శించుకున్న కార్పొరేటర్

నేరేడ్‌మెట్, జూన్ 19: నేరేడ్‌మెట్ కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి సోమవారం యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహస్వామిని కుటుంబ సభ్యులతోకలిసి దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ఆమెను ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## వివిధ రంగాల్లో మహిళలకు శిక్షణ

నేరేడ్‌మెట్, జూన్ 19: వినాయకనగర్ డివిజన్ పరిధిలోని మహిళలకు సీఓడబ్ల్యూఈ ద్వారా వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణ ఇస్తారని స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి తెలిపారు. సోమవారం చంద్రగిరి కాలనీలోని కమ్యూనిటీహాల్‌లో ఏర్పాటు చేసిన మహిళల సాధికారతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వివిధ రంగాల్లో మహిళలకు శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఆసక్తి ఉన్నవాళ్లు 30మంది ఒక బ్యాచ్‌గా ఏర్పడితే.. వారి వారి అభిరుచికి తగినట్టు టైలరింగ్, మగ్గం, జర్దోసి, బ్యూటీషన్, ఆర్గానిక్ సబ్బుల తయారీ, జనపనార ఉత్పత్తుల తయారీ , ఆహార పదార్థాల తయారీ, బేకరీ ఉత్పత్తులు, పండ్లు , కూరగాయల డ్రైయింగ్, చిరుధాన్యాలతో ఆహార పదార్థాలు తయారీ, బేసిక్, కంప్యూటర్ ట్రైనింగ్, టీచర్ ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్న మహిళలు సీఓడబ్ల్యూఈ సభ్యులను సంప్రదించాలని కోరారు.

## పార్కుల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం..

మల్కాజిగిరి, జూన్ 19: పార్కుల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్ అన్నారు. సోమవారం రూ.40లక్షలతో ఎల్బీనగర్ కాలనీ, భగత్‌సింగ్‌నగర్ కాలనీల్లోని పార్కులను హార్టికల్చర్ ఆఫీసర్ మహేశ్వరితో కలసి కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్, రమేశ్, దీపక్, సంతోష్, మురళి, నందుయాదవ్, సునీల్, శ్రీకాంత్, శంకర్, శ్రీనివాస్, చిట్టిబాబు, శ్రవణ్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయిన వస్తువులు

మల్కాజిగిరి, జూన్ 19: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లోని వస్తువులు కాలిపోయాయి. ఈ సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం .. భద్రాచలంకు చెందిన మన్నెమ్మ అల్వాల్ సర్కిల్ పరిధిలోని వాసవీకాలనీలో నివాసం ఉంటుంది. ఆదివారం తెల్లావారు జామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో మంటలు చెలరేగాయి. గమనించిన మన్నెమ్మ, ఇద్దరు పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వచ్చారు. ఇంట్లోని వస్తువులు కాలిపోయాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఇండియా ఓపెన్ కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కాప్రా, జూన్ 19 : దేశ రాజధాని న్యూఢిల్లీ తల్కటోర ఇండోర్ స్టేడియంలో ఈ నెల 17,18 తేదీల్లో నిర్వహించిన ఇండియా ఓపెన్ ఇంటర్నేషనల్ –2023 కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో కాప్రాకు చెందిన కేఎఫ్‌ఎస్ –ఇండియా అకాడమీ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ పోటీల్లో అకాడమీకి చెందిన నలుగురు విద్యార్థులు కటా, కుమిటీ విభాగాల్లో పాల్గొనగా వారిలో ముగ్గురు ఉజ్వల్ నివాస్, దుర్గేశ్ చౌదరి, అయ్యప్ప హసిత్ రెండు రజతపతకాలు, మూడు కాంస్య పతకాలు సాధించినట్టు అకాడమీ చీఫ్ మాస్టర్ గడియారం గణేశ్ తెలిపారు.

ప్రయోగశాలలు, లైబ్రేరీ, సువిశాలమైన క్రీడామైదానంతో
చక్కటి వాతావరణంలో సకల సౌకర్యాలు గల స్వంత భవనంలో
స్వంతంగా వ్రాయగలిగే భాషా ప్రావీణ్యం నేర్పుతూ
ఇంటర్ పాఠ్యాంశాలు సంపూర్ణంగా బోధిస్తూ
IIT, NEET, JEE, EAMCET ల్లో కోచింగ్ గల
భట్టీయంలేని నాణ్యమైన విద్యకోసం క్రమశిక్షణకు మారు పేరైన
నల్ల మల్లా రెడ్డి జూనియర్ కాలేజ్ లో
బాల బాలికలు చేరండి / చేర్చండి
ఘట్‌కేసర్,ఉప్పల్ పరిసర విద్యార్థులకు బస్ సౌకర్యం ఉంది.
దివ్యానగర్, వరంగల్ హైవేలో హైద్రాబాద్ నుండి 16 వ కి.మీ, నారపల్లి దగ్గర
ఫోన్ చెయ్యండి : 8497999904/05, 9133377095/96